



ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

# వరంగల్

మంగళవారం 9-09-2025 పేజీలు : 12


హనుమకొండ, సెప్టెంబరు 8: పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండడంతో జిల్లా యంత్రాంగాలు ఏ ర్పాట్లలో తలమునకలై ఉన్నాయి. బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల ఆమోదం కూడా పొందడంతో ఏ క్షణాన్నయినా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఈ లోగా ఏర్పాట్లు పూర్తిచేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల గు ర్తింపు, రూట్ మ్యాపులు సిద్ధం చేయ డం, సిబ్బంది నియామకం, వారికి శిక్షణ ఇవ్వడం తదితర ఏర్పాట్లు 90శాతం వ రకు పూర్తయ్యాయి. ఇక మిగిలింది తుది ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల ఖరా రు. ఓటర్ల జాబితాల సవరణకు సంబంధించిన షెడ్యూల్ ఇటీవలే విడుదలైంది. ఆ మేరకు జాబితాలు సిద్ధం అయ్యా యి. ఓటర్ల తుది జాబితాను మంగళవారం ప్రచురిస్తారు. దీనితో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం ఓటర్లు ఎంతమంది అనేది తేటతెల్లం కానున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,708 గ్రామ పంచాయతీలు, 15,006 వార్డులు, 15,006 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వరంగల్ జిల్లాలో 317 పంచాయతీలు, 2,754 వార్డులు, 2,754 పోలింగ్ కేంద్రాలు, హనుమకొండ జిల్లాలో 210 పంచాయతీలు, 1,986 వార్డులు, 1,986 పోలింగ్ కేంద్రాలు, జనగామ జిల్లాలో 280 పంచాయతీలు, 2,534 వార్డులు, 2,534 పోలింగ్ కేంద్రాలు, మహబూబాబాద్ జిల్లాలో 482 పంచాయతీలు, 4,110 వార్డులు, 4,110 పోలింగ్ కేంద్రాలు, ములుగు జిల్లాలో 171 పంచాయతీలు, 1,520 వార్డులు, 1,535 పోలింగ్ కేంద్రాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 248 పంచాయతీలు, 2,101 వార్డులు, 2,102 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.






## ములుగు జిల్లా కేంద్రంలో
# చలో కలెక్టరేట్ ముట్టడి

- దద్దరిల్లిన ములుగు కలెక్టరేట్


మిగతా 08లో...


## సఫాయి కార్మికులకు కూడా జీతాలివ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

- మైదం మహేష్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేసేవరకు పోరాటం చేస్తాం
- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం
- బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి

ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి): ములుగు మున్సిపాలిటీ పారిశు ధ్ధ్య కార్మికుని ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యనేనని దీనికి మంత్రి సీతక్క బాధ్యత వహించాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు.




మిగతా 11లో...

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం

## బి జె పి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్



**రాయపర్తి సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాయపర్తి మండలం లోని జెడ్పీటీసీ, ఎంపీటీసీ అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేసి సత్తా చాటాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ సూచన మేరకు రాయపర్తి మండలంలో బీజేపీ మండలం అధ్యక్షుడు నూనె అనిల్ ఆధ్వర్యంలో మండల ప్రవాస్ యోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వివిధ గ్రామాల ఇంఛార్జి లతో చర్చించి ఎన్నికల్లో గెలుపు లక్ష్యం గా కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా పార్టీ సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అలవి కానీ హామీలు, మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కి దాదాపుగా రెండేళ్ళ దగ్గరకు వచ్చి నా కూడా ఆ హామీల అమలు లో పూర్తిగా వైఫల్యం చెంది ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూట కట్టుకుని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ రెడ్డి సర్కారు భయపడుతోంది అని తెలిపారు. స్థానిక ఎన్నికల ఆలస్యం కావడంతో గ్రామాల్లో నిధులు రాక అభివృద్ధి కుంటు పడిందని దీనికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే భాధ్యత వహించాల్సి ఉంటుంది అని తెలిపారు. గ్రామాల అభివృద్ధి –దేశాభివృద్ధి అని గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అధిక శాతం నిధులు కేటాయించి గ్రామాల్లో అభివృద్ధి కి ఖర్చు చేస్తున్నదని తెలిపారు. ఇటీవల ప్రకటించిన జీఎస్టీ స్లాబ్స్ తగ్గింపు వల్ల పేదలు, మధ్యతరగతి, రైతులు, విద్యార్థులు అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో పర్యటించి అన్ని వర్గాల ప్రజల తో మమేకమై బీజేపీ అభ్యర్థుల విజయానికి కష్ట పడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కన్నెకంటి కృష్ణారెడ్డి, గడ్డం నరేంధర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రావన్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్, జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, మండల ఉపాధ్యక్షుడు చిర్ర నాగరాజు, బద్రి నాయక్, గోరంట్ల ప్రభాకర్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గారె అశోక్, సోడియా సురేష్, బండారి దినేష్, యువమోర్చా నాయకులు జక్కుల సందీప్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా శేర్ల అనిల్ కుమార్ ఎన్నిక

**వరగల్ సిటీ, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):**

నగరంలోని ఖిలా వరంగల్ మండల పరిధిలోని రంగశాయిపేట శివారులో గల దామెర చెరువులో చుట్టుపక్కల ప్రాంతాలనుండి ప్రతిరోజు ఉదయం సుమారు 180 మంది వరకు ఈత కొడుతుంటారు. చెరువు ఈత కొట్టే స్విమ్మర్స్ అందరూ దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ గా ఏర్పడి అధ్యక్షులుగా రంగశాయిపేటకు చెందిన సామాజికవేత్త, న్యాయవాది, లయన్ శేర్ల అనిల్ కుమార్ ని ఎన్నుకోవడం జరిగింది. సోమవారం రంగశాయిపేటలో స్విమ్మర్స్ అందరూ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి ఏకగ్రీవంగా అధ్యక్ష ఎన్నిక తీర్మానాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు అయిన శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. దామెర చెరువు చుట్టుపక్కల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా నగరానికి అతి సమీపంలో ఉన్న ఈ యొక్క చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తే అధిక సంఖ్యలో ప్రజలు ఈత కొట్టేందుకు వస్తారని, అదేవిధంగా ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ చెరువులోని నీరు చాలా స్వచ్ఛంగా ఉంటుంది, ఎందుకనగా చుట్టూ గుట్టల నుండి వచ్చే నీరు మాత్రమే చెరువులో చేరుతుంది. అందువలన నగరంలోని ప్రజలు అందరూ కూడా ఈ యొక్క చెరువుకి ఈతకు వచ్చి తమ



ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈత రాని వారికి ఈత కూడా నేర్పించే సౌకర్యాన్ని త్వరలో తీసుకొస్తామని తెలియజేశారు. స్విమ్మర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా తాడెం కుమార్, ప్రధాన కార్యదర్శి మునుకుంట్ల రాములు, గౌరవాధ్యక్షులుగా అంకతి రాజేందర్, సహాయ కార్యదర్శి జక్కం రాందేవ్, సమ్మన్న యాదవ్, కోశాధికారిగా నాగపురి సురేందర్, సహాయకశాధికారిగా కోరె రవి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కేదాసి రాజేష్, మండ కిషన్, ఆర్గనైజర్స్ బద్దం భాస్కర్, సులగం అశోక్, నేరెళ్ల థామస్, జన్ను బాబు, ఈదుల సురేందర్, కార్యవర్గ సభ్యులు కాసర్ల భాస్కర్, వాసవి కాలనీ వెంకన్న, మందాడి రవీందర్, కత్తెరపెల్లి వేణు, మంద సతీష్, వెంకటయ్య, ముఖ్య సలహాదారులుగా పస్తం బిక్షపతి, శంకేసి వెంకటేశ్వర్లు, మంద వెంకన్న, గోధుమల రాజు, సంగాని జగన్, బజ్జూరి వీరేశం, అప్పాల సత్యనారాయణ లను ఎన్నుకోవడం జరిగింది.

# అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం తరిగొప్పులలో ర్యాలీ

**తరిగొప్పుల సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి:**



అక్షరాస్యత %–% సమాజ అభివృద్ధి పునాదొఏంఈఓ నెల్లుట్ల జానకిఅంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో అక్షరాస్యత అవగాహన ర్యాలీని మండల విద్యా అధికారి జానకి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని అక్షరాస్యతపై నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల విద్య శాఖ అధికారి జానకి మాట్లాడుతూ, "అక్షరాస్యతతోనే సమాజ ప్రగతి సాధ్యమవుతుంది. ప్రతి ఇంటిలో చదువు వెలుగు నిండేలా అందరం కలిసికట్టుగా కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. దినోత్సవం లో భాగంగా పాఠశాల విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి అక్షరాస్యత ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ర్యాలీలతో పాటు వ్యాసరచన పోటీలు, నినాదాల పోటీలు, పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్షరాస్యతే సమాజ అభివృద్ధికి పునాది

## ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు



**ప్రజా జ్యోతి న్యూస్/ నర్మెట్ట**

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా బొమ్మకూర్ గ్రామంలో అక్షరాస్యత అవగాహన ర్యాలీని ప్రధానోపాధ్యాయులు శ్రీ మెరుగు రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజల్లో అక్షరాస్యత ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు మాట్లాడుతూ , "అక్షరాస్యతే సమాజ అభివృద్ధికి పునాది. ప్రతి ఇంటికి చదువు చేరేలా అందరం కలిసికట్టుగా కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ర్యాలీ ముగింపు సందర్భంగా పిల్లలు తెలుగు నినాదాలతో అక్షరాస్యత ప్రాధాన్యతను ప్రతి ఇంటికి చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుజాత ఉపాధ్యాయులు రాజ్ కిరణ్ కృష్ణవేణి %జఖ్రీు% రోజా, %గాఔజ% నాగమణి, పరశురాములు మంగ్య ఎల్లమ్మ వేట సరిత మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ అవగాహన సదస్సు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):**

ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వారు జయ నర్సింగ్ కాలేజీలో నర్సులకు సోమవారం ఉచిత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రియో బాల, అసోసియేట్ ప్రిన్సిపాల్ సుధారాణి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి నర్సింగ్ విద్యార్థులకు ఫిజియోథెరపీ ప్రాధాన్యతను, ఆసుపత్రుల్లో దాని ఉపయోగాలను వివరించారు. నర్సింగ్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకైన ఆసక్తి చూపి ప్రశ్నలు అడిగి సూచనలు స్వీకరించారు. మెడికవర్ హాస్పిటల్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, రోగుల పునరావాసం (రిహాబిలిటేషన్)లో ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుందని, దీని ద్వారా రోగులు త్వరగా కోలుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లు డా. అజయ్, డా. మౌనిక పాల్గొన్నారు.

# సనాతన హిందూ సేవా సమితి వారి ఔదార్యం

## - రెండు కుటుంబాలకు చేయూత అందజేత



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):**

చిన్న వయసులోనే అనారోగ్యం పాలై మంచానికే పరిమితం అయి, ఆరోగ్య, ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న రెండు కుటుంబాలకు సనాతన హిందూ సేవాసమితి సభ్యులు ఆసరాగా నిలిచారు. ఆదివారం అంబాలా సమీపంలోని గుణిపర్తి గ్రామానికి చెందిన ముత్యాల అనిల్ కు మరియు పరకాల సమీపంలోని చలివాగు కనిపర్తి గ్రామానికి చెందిన వృద్ధురాలు పడకంటి వరవ్వ కు రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందజేశారు. ఇప్పటివరకు 109 సేవా కార్యక్రమాలు పూర్తి చేసినట్లు సేవా సమితి బాధ్యతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదార్లు అంచూరి వేణుగోపాల్, ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు పల్లె స్వాతి, పడకంటి రామ్ చందర్ పాల్గొన్నారు.

## సరస్వతి బ్యారేజ్ వద్ద నాటు పడవ బోల్తా

### ఒకరి గల్లంతు.మరొకరు సురక్షితం

కాళేశ్వరం. సెప్టెంబర్ 8,ప్రజాజ్యోతి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అన్నారం (సరస్వతి )బ్యారేజ్ వద్ద సోమవారం నాటు పడవ బోల్తా పడింది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం మహారాష్ట్ర సిరోంచ తాలూకా మండలాపురం కు చెందిన గడ్డం వెంకటేష్, కృష్ణ స్వామి లు ఇద్దరు కలిసి మంచిర్యాల జిల్లా పొక్కురులో చేపలు పట్టకోవడానికి నాటుపడవను కొనుగోలు చేసినారు. కొనుగోలు చేసిన నాటు పడవ ద్వారా ఇద్దరు కలిసి గోదావరీ నది మీదుగా మహారాష్ట్ర కు వెళుతున్న క్రమంలో అన్నారం (సరస్వతి )బ్యారేజ్ వద్దకు చేరుకున్నారు పదకొండవ గేటు వద్దకు చేరుకోగానే నీటి ప్రవాహం తీవ్రంగా ఉండడంతో ఒక్కరిగా నాటు పడవ రివర్స్అయి బోల్తా పడింది, నాటు పడవలో ప్రయాణిస్తున్న ఇద్దరు నీటమునిగారు. ఇందులో ఒకరు గడ్డం వెంకటేష్ గల్లంతు కాగా కృష్ణ స్వామి సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నాడు. గల్లంతైన గడ్డం వెంకటేష్ కోసం గాలిస్తున్నట్లు సమాచారం.

## సీతారాంపురంలో రోడ్డు-వంతెన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

### - ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందించిన ఆదివాసి సంఘం నేతలు




సోమవారం,సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని సీతారాంపురం గ్రామంలో రోడ్లు,పూసూవాగుపై వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(టిఏజిఎస్)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఏటూరు నాగారం ఐటిడిఏ పి.ఓ చిత్ర మిశ్రాకు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం అ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఇరుప శీను మాట్లాడుతూ..గతంలో సీతారాంపురం నుంచి ఆలుబాక వరకు 4-2 రోడ్డుతో పాటు పూసువాగు కల్వర్టు నిర్మాణం కొరకు రూ.3.59 లక్షలు మంజూరైనా ఇప్పటివరకు పనులు ప్రారంభించలేని పరిస్థితి ఉందని తెలిపారు.ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసిన పేద ప్రజలకు రోడ్ల నిర్మాణం వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాకాలం వస్తే జ్వర పీడితులు,గర్భిణులు,వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన రోగులు మండల కేంద్రానికి రావాలంటే మధ్యలో ఉన్న వాగులు దాటలేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్నారని అన్నారు.సీతారాంపురం బావిలో ఉన్న కలుషితమైన బురదనీరు తాగడం వలన డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులతో ప్రజలు అవస్థలు పడుతున్నారని,అధికారులు ఆ గ్రామం వైపు రాలేని పరిస్థితి ఉందని అన్నారు.అధికారులు స్పందించి వెంటనే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి సంఘం నాయకులు, సీతారాంపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## వడ్డే పల్లి మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి

### ఆర్థిక సహాయం అందించిన రావుల శ్రీధర్ రెడ్డి

రాయపర్తి సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి

మండలంలోని జగన్నాథ పెల్లి గ్రామంలో గ్రామానికి చెందిన వడ్డేపల్లి మల్లయ్య గుండెపోటుతో సోమవారం మృతిచెందగా వారి కుటుంబాన్ని గ్రామస్తులు రావుల శ్రీధర్ రెడ్డి పరామర్శించే ఆర్థిక సహాయం అందించారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని జగన్నాథ పెల్లి గ్రామానికి చెందిన వడ్డెపెల్లి మల్లయ్య గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. కాగా వారి కుటుంబానినీ రావుల శ్రీధర్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు రావుల కుటుంబము తరపున ఆర్థిక సహాయం 5000 రూపాయలు సోమేశ్వర్ కి అందించారు.ఈ కార్యక్రమంలో...కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులుగుగులోత్ హరిలాల్ నాయక్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ బద్దం యాకుబ్ రెడ్డి లక్ష్మిగ్రామ యూత్ అధ్యక్షులుకందుకూరి క్రిష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగుగులోత్ బాల్య నాయక్ గుగులోత్ మంగులాల్ గుగులోత్ వెంకటేష్మరియు గ్రామస్తులుగాడిపెల్లి రవి, సిగ యాకయ్య, గుగులోత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## తాగడానికి మంచినీళ్లు లేని ఆదివాసి గ్రామం

### - బురద నీళ్లుతాగి రోగాల బారిన పడుతున్న జనం - గ్రామాన్ని సందర్శించిన సిపిఎం పార్టీ నాయకులు

### - నీటి సమస్య పరిష్కరించకపోతే పోరాటం చేస్తామని హెచ్చరిక

వెంకటాపురం సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని సీతారాంపురం ఆదివాసి గ్రామంలో తాగడానికి మంచినీళ్లలేక పురాతన బావిలోని బురదనీళ్లు తాగి రోగాల బారిన పడుతుండడంతో సిపిఎం పార్టీ నాయకులు సోమవారం ఆ గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ..సీతారాంపురం గ్రామస్తులకు తాగడానికి మంచినీటి సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వర్షాలు అధికంగా కురవడం వల్ల బావిలో ఉన్న నీరు బురదగా మారాయని అన్నారు.కలుషితమైన నీటిని తాగడం వల్ల గ్రామస్తులు డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి విషజ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు.గతంలో విష జ్వరాలు అధికమవడంతో ఈ గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహించారని అన్నారు.అధికారులు వెంటనే గ్రామంలోని మంచినీటి సమస్యను




పరిష్కరించకపోతే ప్రజలందరినీ సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కుమ్మరి శ్రీను,ఇర్ప శ్రీను,కృష్ణ, రంగయ్య, మల్లయ్య,నాగేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ

### అవార్డుల ప్రధానోత్సవం



ప్రజా జ్యోతి న్యూస్ //నర్మెట

నర్మెట్ట మండల విద్యాశాఖ ఆధ్వర్యం లో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం మండల కేంద్రం లో వినాయక గార్డెన్లో ఘనంగా నిర్వహించారు..14 మందికి అవార్డుల ప్రదానోత్సవం చేశారు.. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి యం.ఐలయ్య, ఎంపిడివో అరవింద్ చౌదరి మాట్లాడుతూ అందరకి ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలని, భావి భారతాన్ని తయారు చేసేది ఉపాధ్యాయులే, అని ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని వ్యాఖ్యానించారు.. ఈ కార్యక్రమం లో వివిధ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నీలం వేణు, గోపాల్ రెడ్డి, కీర్తి రమేష్, జిల్లా విద్యాశాఖ కార్యాయ అధికారులు రామరాజు, తోట రాజు, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

## గంగం నర్సింహా రెడ్డి నేతృత్వంలో

## కాంగ్రెస్ నాయకులు పింగళి కృష్ణరెడ్డికి ఘన నివాళులు అర్పించారు



తరిగొప్పుల సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి : నర్మేట మండల కేంద్రానికి చెందిన మృదుస్వభావి, వివిధ గ్రామాలకు సహాయ సాయం చేసి మంచి వ్యాపారవేత్తగా గుర్తింపు పొందిన పింగళి కృష్ణరెడ్డి, గత కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రోజు తుదిశ్వాస విడిచారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించేవారు, సమాజ సేవలో ఎప్పుడూ ముందుంటూ, చుట్టుపక్కల ఉన్నవారి మద్దతుగా నిలిచేవారు.మరణ వార్త తెలిసిన వెంటనే జనగాం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని వారి దేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు, లింగాల జగదీశ్ చందర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగాల వంశీ జిల్లా సహాయ కార్యదర్శి వాలబోజు శ్రీనివాస్, మహిళా మండల అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, సీనియర్ నాయకులు ఇనుగాల రవిందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన రామకృష్ణ, కొన్నె అంజయ్య,నర్మేట టౌన్ అధ్యక్షులు ప్రజ్ఞాపూరం శ్రీధర్, కల్వశోక్ తీగుళ్ళ భూపతి రెడ్డి,మల్లాడి కృష్ణరెడ్డి, శ్రీధర్ రెడ్డి, ధన్నారపు వీరా రెడ్డి,కన్నెబోయిన శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివరాత్రి మహేష్, ఇనుగాల రజిరెడ్డి. జగ్గులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇండ్లలో పారదర్శకత కోసం కొత్త మార్గం

# జనగాం జిల్లా కాంగ్రెస్ ఉద్యక్షులు గంగం నర్సింహా రెడ్డి

**ప్రభుత్వం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు లబ్ధిదారులు 1800 599 5991కి సంప్రదించవచ్చు**



**తరిగొప్పుల సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి :**
ఇందిరమ్మ ఇండ్లలో కొత్త విధానం లబ్ధిదారులే ఫోటోలు అప్లోడ్ చేసి బిల్లులు పొందే అవకాశంఇందిరమ్మ ఇండ్ల పథకంలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ లబ్ధిదారులే స్వయంగా ఫోటోలు అప్లోడ్ చేసే అవకాశం కల్పించామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ కార్పొరేషన్ పీడీలు మరియు ఇతర సిబ్బందితో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.లబ్ధిదారులు నిర్ణీత సమయంలో బిల్లులను పొందేందుకు ఇది తోడ్పడుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ వినియోగంపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటివరకు చేసిన చెల్లింపులు, లబ్ధిదారుల వివరాలు తదితర సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ఉంచి ఎక్కడి నుంచైనా తెలుసుకునేలా యూనివర్సల్ సెర్చ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు.

**15 రోజుల్లో ఖాతాల్లోకి నగదు**
లబ్ధిదారుల ఖాతాల్లో 15 రోజుల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని గౌతం వెల్లడించారు. ఇందుకోసం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా ఫోటోలు అప్లోడ్ చేసి బిల్లులు జనరేట్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. గురువారం నుంచి ఈ విధానం అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు.

**ఫోటోలు అప్లోడ్ విధానం**
ముందుగా లబ్ధిదారులు తమ మొబైల్‌లో ఇందిరమ్మ ఇండ్ల యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. బెనిఫిషియరి లాగిన్‌లో మొబైల్ నెంబర్ ఎంటర్ చేస్తే ఓటీపీ వస్తుంది. దానిని నమోదు చేసిన తరువాత డాష్‌బోర్డులో లబ్ధిదారుల పేరు, మొబైల్ నెంబర్ వివరాలు కనిపిస్తాయి.ఇంటిని నిర్మాణ దశల వారీగా ఫోటోలు తీయడం తప్పనిసరి:గ్రౌండింగ్ స్థాయి లబ్ధిదారు స్థలంలోనే ఫోటోలు తీయాలి.బేస్‌మెంట్, వాలింగ్, స్లాబ్ దశలు ముందు వైపు, పక్క వైపు, పై నుంచి, టాప్ యాంగిల్‌లో ఫోటోలు తీయాలి.కెమెరాలో జియో ట్యాగింగ్ మ్యాప్ సింబల్ ద్వారా వివరాలు నమోదు చేయాలి.ఫోటోలు తీసిన తరువాత యాప్‌లోని వివరాలు సరిచూసుకుని సబ్మిట్ చేయాలి.గ్రామ కార్యదర్శులు, ఎంపీడీఓలు, డీఈఈలు, పీడీలు క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాతే లబ్ధిదారులకు బిల్లులు విడుదల చేస్తారు.వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం. చైతన్య కుమార్, సూపరింటెండెంట్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, జనరల్ మేనేజర్ మమత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సభ్యత్వాలు ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శులు ఆకుల కిరణ్ పటేల్, జంగిలి శ్రీనివాసరావు పటేల్



**భూపాల్ పల్లి టౌన్, ప్రజాజ్యోతి ,సెప్టెంబర్ 08.**
భూపాల్ పల్లి జిల్లా కేంద్రంలో భూపాల్ పల్లి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పెండ్యాల సంపత్ పటేల్ అధ్యక్షతన మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ పటేల్ గృహం నందు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శులు ఆకుల కిరణ్ పటేల్, జంగిలి శ్రీనివాసరావు పటేల్ హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ పటేల్, జిల్లా యూత్ అధ్యక్షులు పుప్పాల రాజేందర్ పటేల్, జిల్లా ఉపా అధ్యక్షులు చింతకుంట్ల శ్రీనివాస్ పటేల్ ,మండల అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ ,భూపాల్ పల్లి మాజీ జడ్పిటిసి లట్ట రాజబాబు పటేల్, రసమల్ల కిషన్, బొల్లం కుమార్ తదితరులు పాల్గొన్నారు

## రాయపర్తి యాదవ సంఘానికి డిజె సెట్ అందజేసిన

# ఎస్ఆర్ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన యాదవ సంఘం సభ్యుల వినతి మేరకు సోమవారం శ్రీ రాజరాజేశ్వరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి డిజే సెట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండల కేంద్రంలో యాదవ సంఘము నకు డీజే సెట్ ను పంపిణి చేసిన శ్రీ రాజరాజేశ్వరఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందినస్థానిక యాదవ సంఘము కమిటీ నాయకుల వినతి మేరకు సోమవారం యాదవ సంఘము సభ్యులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీజే సెట్ ను పంపిణీ చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ డీజే సెట్ ను వారికీ అందించిన ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి,



రాయపర్తి బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,యాదవ సంఘము పెద్ద మనిషి పెద్దగోళ్ళ రాజు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్-ఎస్సీమరిగూడెం

# గ్రామాల్లో వైద్య శిబిరాలు

**- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ భాస్కర్**



**వెంకటాపురం,సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు అధికారుల ఆదేశాల మేరకు మాతా శిశు సంరక్షణ వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు.మండలంలోని శాంతినగర్,ఎస్సీ మర్రిగూడెం గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో బాలింతలు,గర్భవతులు,మధుమేహం,వివిధ వ్యాధులకు సంబంధించిన 49 మందిని వైద్యులు పరీక్షించారు.రోగులను గుర్తించి అవసరమైన మందులను అందజేశారు.అనంతరం డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ..గ్రామాలలో ప్రతి ఆశా కార్యకర్త 20 ఇండ్లను సందర్శించాలని తెలిపారు.సర్వేలో భాగంగా ప్రతి కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకోవాలని అన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని కాచి చల్లార్చిన నీటిని తాగాలని,వేడి ఆహారాన్ని భుజించాలని ఈ సందర్భంగా గ్రామస్తులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కోటిరెడ్డి,ఎదిర వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినతులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద - 136 ఫిర్యాదుల స్వీకరణ.**

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి)**



ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారుసోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమానికి 136 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 60, జిడబ్ల్యు ఎంసీ 21, విద్యాశాఖ 11, సహకార శాఖ 9, గృహ నిర్మాణ శాఖ 7, వైద్య ఆరోగ్య శాఖ, ఉపాధి కల్పన శాఖలకు 3 చొప్పున, ఇతర శాఖలకు సంబంధించిన 22 ఫిర్యాదులు వచ్చాయి.అర్జీదారుల దరఖాస్తుల లో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, మానవతా దృక్పథంతో పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారు లను కలెక్టర్ ఆదేశించారు.ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియ జేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, హౌసింగ్ పీడీ గణపతి, డిసిఓ రాజమణి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఆర్సివో అపర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, విభాగాల పర్యవేక్షకులు,తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యతే అన్నిటికి మూలం



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (సెప్టెంబర్ 08)**
అక్షరాస్యతే అన్నింటికీ మూలం అని మొగుళ్లపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పింగిలి విజయపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో అక్షరాస్యత ప్రాముఖ్యతపై ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన, స్లొగన్స్ రైటింగ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిరక్షరాస్యులైన తమ తల్లిదండ్రులతో పాటు సమాజంలో నివసిస్తున్న నిరక్షరాస్యులను గుర్తించి విద్య నేర్పించాలని సూచించారు. నేటి సమాజంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ వారి చదువే వారి అభివృద్ధికి మూలమన్నారు. అనంతరం పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానం వచ్చిన విద్యార్థులకు బహుబతులు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, రవీందర్, కొమురెల్లి, దేవేందర్, చందర్, ఎమ్మార్సీ, సి ఆర్ సి సిబ్బంది వేణు, అనిల్ కుమార్ , వసంత, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## 10 న జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితా

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా కలెక్టరేట్ సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి)**
సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ఓటరు జాబితా ప్రదర్శన చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూప కల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్తు సి ఈ ఓ రామిరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులదే

### ఘనంగా గురుపూజోత్స వ వేడుకలు




**చిట్యాల( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 9,**
సమాజంలో తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులదే అని తహసీల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంపిడివో జయశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. గురువుకు మించిన దైవం ఈ లోకంలో లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందించే అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులు నిలుస్తున్నారని తెలిపారు. విద్యా రంగంలో విశిష్ట సేవలందించిన ఉపాద్యాయులను గుర్తించి, సత్కరించడం మంచి అనుభూతి అన్నారు. ఉపాధ్యాయుల మోటివేషన్ వల్లే అన్ని శాఖల్లో ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారని, ఉపాధ్యాయులు కృషిని అభినందించారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 15మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా మెమెంటోలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోల్కొండ భిక్షపతి, ఝాన్సీరాణి, గిరగాని కృష్ణ, వాసంతి, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత లింగయ్య, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, జిల్లా అవార్డు గ్రహీత సుధాకర్, ఎమ్మార్సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్‌సిసి క్యాంపులో సాంస్కృతిక పోటీలు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):**
ఎన్ సి సి పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో కల్నల్ సచిన్ అన్నారావు నెంబర్కర్ వీర్ చక్ర కమాండెంట్ గా కొనసాగుతున్న ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ జాతీయ సమైక్యత క్యాంప్ 12 రోజుల పాటు నగరంలోని మామునూరు పోలీస్ క్యాంప్ లో నిర్వహించడం జరుగుతుంది. క్యాంపులో ఏడవ రోజు అయిన సోమవారం బీహార్, జార?ండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టర్ల మధ్య సంస్కృతిక కార్యక్రమాల పోటీలు జరిగాయి. ఇందులో గ్రూప్ డాన్సులు, గ్రూప్ సాంగ్స్, వివిధ రాష్ట్రాల యొక్క వంటకాల పోటీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఎస్ రామదురై తెలిపారు. భాషలు వేరైనా భావాలు వేరైనా సరిహద్దులు దూరమైన సమైక్య స్ఫూర్తి కలబోసుకుని భారత ఐక్యత రాగాన్ని రంగురంగుల డాన్సులతో పిటిసి ఆడిటోరియం 600 మంది ఎన్సీసీ కాడెట్స్ వారి సంస్కృతిక విన్యాసాలు అందరినీ అబ్రపరిచాయి. ఒకరి సంస్కృతి ఒకరు గౌరవిస్తూ చప్పట్లతో మారి మోగిపోయింది ఆడిటోరియం. ఈ కార్యక్రమంలో క్యాంప్ కమాండెంట్ వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నిమ్బాల్కర్ వీర్ చక్ర హాజరయ్యారు. మరియు వరంగల్ గ్రూప్ శిక్షణ అధికారి ప్రత్యేక వివిధ రాష్ట్రాల జడ్జిలను న్యాయ నిర్ణేతలుగా ఎంపిక చేసి పోటీలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో గ్రూప్ సాంగ్స్ గ్రూప్ డాన్సులు బీహార్ జార?ండ్ వాళ్లను ఎంతో ఆకర్షించాయి మరియు బీహార్ జార?ండ్ వాళ్ళ యొక్క గ్రూప్ డాన్సులు గ్రూప్ సాంగ్స్ తెలంగాణ వాళ్లు స్టెప్పులు వేయడం జరిగింది. సాయి మరియు సైబర్ క్రైమ్ సెల్ఫ్ డిఫెన్స్ ప్రత్యేక నిపుణులచే శిక్షణ ఇవ్వడం జరిగిందని క్యాంపు డిప్యూటీ కమాండెంట్ ఎస్ఎస్ రామదురై తెలిపారు. ఈ క్యాంపులో శిక్షణ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే, క్యాంప్ అజ్జుడెంట్ కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, ఫస్ట్ ఆఫీసర్ దూడల వెంకటేష్ గౌడ్, జయరాం సింగ్ ,సౌరస్య, కదం, సంతోష్ పవర్, సుతార్, సందీప్ , ఫస్ట్ ఆఫీసర్ టి గణేష్, రవి, అంజి ,కమల్ కిషోర్ ,కల్పన, రచన, సరిత, సంతోషి ,దీపక్ ,అరుణ, కుమారస్వామి, మహేష్, సతీష్, దత్తు, ప్రవీణ్, నిఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లు కనకరత్నంకు నివాళులు

### - కేటీఆర్, బీఆర్ఎస్ ప్రముఖులతో కలిసి నివాళులర్పించిన ఎంపీ రవిచంద్ర



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, గుంటకండ్ల జగదీష్ రెడ్డిలు స్వర్గీయ అల్లు కనకరత్నం చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. సుప్రసిద్ధ హాస్య నటుడు దివంగత అల్లు రామలింగయ్య సతీమణి, మెగాస్టార్ చిరంజీవి అత్త, ప్రముఖ నిర్మాత అరవింద్ మాతృమూర్తి కనకరత్నం ఆగస్ట్ 30వతేదీన మృతి చెందగా, దిశదిన కర్మకాండ జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ హాలులో సోమవారం జరిగింది. ఈ కార్యానికి బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్, ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కమలాకర్, జగదీష్ రెడ్డిలు హాజరై ఆమె చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. దివంగత కనకరత్నం కుమారుడు అరవింద్, మనవళ్లు అర్జున్, శిరీష్ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

## - విజయవంతమైన టిఎల్ఎం మేలా





**వాజేడు, సెప్టెంబర్ 08, (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు మండల కేంద్రంలో గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న 20 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి వారికి వాజేడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు, ధర్మవరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ లతో కలిసి శాలువా కప్పి జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రం ఇచ్చి సత్కరించారు. తమ పనిని గుర్తించి సత్కరించినందుకు సత్కారం పొందిన ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

**విజయవంతమైన టిఎల్ఎం మేలా**

విద్యార్థులకు నాణ్యమైన విద్య సులభ తరంగా అందించాలని ఉద్దేశంతో వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు టిఎల్ఎం కృత్యమేలాను సోమవారం నిర్వహించారు. మండలంలోని 38 పాఠశాలల ఉపాధ్యాయులు తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం అంశాలపై విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధనోపకరణాలను తయారు చేశారు. ఈ కార్యక్రమానికి వాజేడు మండల ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు హాజరై బోధన ఉపకరణాలను పరిశీలించారు. తయారుచేసిన ఉపాధ్యాయులను వాటిని తరగతిగదిలో ఏ విధంగా ఉపయోగిస్తారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాటుగా బోధనోపకరణాలు అన్ని పరిశీలించి సృజనాత్మకతతో బోధనోపకరణాలు తయారుచేసిన ఉపాధ్యాయులను ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు అభినందించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు హాస్టల్స్, స్కూల్స్ తరచూ తనిఖీలు చేయాలి

**- నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలి - వార్డెన్ నుండి డిఈఓ వరకు విధులు సక్రమంగా నిర్వహించాలి**

**- అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు - ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ,రెసిడెన్షియల్ పాఠశాలలు,కేజీబీవీలు, మోడల్ స్కూళు ,,హాస్టల్స్ లలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఆదేశించారు.సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తన ఛాంబర్లో డి ఈఓ,ఏపిఓ,ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..విద్యార్థులకు అందిస్తున్న విద్య,ఆహారంపై అధికారులు హాస్టల్స్, స్కూల్స్ తరచూ తనిఖీలు చేయాలని సూచించారు. వార్డెన్ నుండి డిఈఓ వరకు అందరు విధులు సక్రమంగా నిర్వహించాలని,అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి రోజు మెనూప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా,హాస్టల్స్ పరిసరాలశుభ్రత, విద్యార్థులకు విద్యను అందిస్తున్న తీరును పరిశీలించాలని అన్నారు. తనిఖీలో సిబ్బంది పని తీరు బాగా లేకుంటే చర్యలు తీసుకోవాలని లేనిచో,మీ పై చర్యలు తీసుకోవడతాయని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,ఐటిడిఏ ఏపిఓ వసంత రావు,డిఈఓ సిద్ధార్థ రెడ్డి,ఎస్సీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్ నాయక్, బిసి,మైనార్టీ వెల్ఫేర్అధికారి సర్దార్ సింగ్,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ప్రదీప్ రావు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):**
గ్రీన్ ఫీల్డ్ హైవే బాధితుల రైతులతో కలిసి బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే బాధితుల రైతులు అందరూ కూడా చిన్న కారు రైతులు, ఈ యొక్క భూమి పైనే వారి యొక్క జీవనం కొనసాగిస్తున్నారు. కావున ప్రభుత్వం వారికి నష్టపరిహారాన్ని అందించాలని ప్రదీప్ రావు కోరారు. వీరితోపాటు నాయకులు కర్నే రవీందర్, రైతులు రామ్ చందర్, నల్లపు దేవేందర్, రాములు, బిక్షపతి, అజిత్ పాషా, దేవేందర్, మిట్టు, రమేష్, ఎరుకల రమేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

## - ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరిత గతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర,అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ, సంపత్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13,భూ సమస్యలు 10,పెన్షన్ 09,ఉపాధి కల్పనకు 02,ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ములుగు ఆర్డీఓ వెంకటేష్,వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి,పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**మహాముత్తారం, సెప్టెంబర్ 8. ప్రజాజ్యోతి**
మండలం మాదారం గ్రామంలో భీఆర్ఎస్ పార్టీ నాయకుడు దాసరి వెంకట స్వామి (జంగు) ఇటివల మరణించగ వారి దశ దిన కర్మ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు.

# గౌడ సంఘం మండల అధ్యక్షులుగా బుర్ర సమ్మయ్య గౌడ్

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):** నూతనంగా మండల గౌడ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ ఎన్నిక అధ్యక్ష కార్యదర్శులుగా బుర్ర సమ్మయ్య గౌడ్, మాచర్ల కుమారస్వామి గౌడ లను ఎన్నుకున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. తెలంగాణ కలో గీత కార్మిక సంఘం భీమదేవరపల్లి నూతన మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లాల గంగాధర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు సారా వెంకటేష్ గౌడ్, మంద రమేష్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల గీతా కార్మికులు సొసైటీ అధ్యక్షులు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బుర్ర సమ్మయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిగా మాచర్ల కుమారస్వామిగౌడ్, గౌరవ



అధ్యక్షులుగా కృష్ణమూర్తి గౌడ్, గౌరవ సలహాదారులుగా తాళ్లపల్లి సదానందం గౌడ్, గుర్రపు రమేష్ గౌడ్, జానా సారయ్య గౌడ్, జానా రమేష్ గౌడ్ ఉపాధ్యక్షులుగా వంగ శ్రీనివాస్ గౌడ్, వల్లాల రాజమౌళి గౌడ్, కాసగోని రవి గౌడ్, బుర్ర సమ్మయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా గోపగాని సమన్ గౌడ్, కాసగోని రవీందర్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తాళ్లపల్లి మల్లయ్య గౌడ్ వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, గీతా కార్మికులు పాల్గొన్నారు.

# ఈ నెల 13న జాతీయ మెగాలోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి):** లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్తెలిపారు. ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ మె అన్నారుగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపినారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 13న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాణ శిల్పులు

**తౌటం ఝాన్సీరాణి**

**కమలాపూర్, సెప్టెంబర్-08(ప్రజాజ్యోతి):** కమలాపూర్ మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో సోమవారం గురుపూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయుల సత్కార కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల విద్యాధికారి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, ఎంపీడీవో గుండె బాబు ప్రధాన అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 15 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.తదుపరి ప్రసంగించిన ఝాన్సీరాణి మాట్లాడుతూ, "రాజకీయ నాయకులు, వ్యాపారస్తులకు స్వార్థం ఉంటుంది. కానీ ఉపాధ్యాయుల స్వార్థం మాత్రం తమ విద్యార్థులు ప్రతిభావంతులై ఉన్నత శిఖరాలకు ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవడం మాత్రమే. ఈ దేశానికి రైతు, సైనికుడు ఎంత ముఖ్యమో, ఉపాధ్యాయుడు కూడా అంతే ముఖ్యుడు. సైనికున్ని తయారు చేసేది ఉపాధ్యాయుడే. ఆధునిక



సాంకేతిక వ్యవసాయ విధానాల అభివృద్ధికి కూడా ఉపాధ్యాయుడే మార్గనిర్దేశం చేస్తారు. అందుకే 'జై జవాన్, జై కిసాన్' నినాదంతో పాటు 'జై ఉపాధ్యాయ' అనే నినాదం కూడా ఉండాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్లో ఆరోగ్య శిబిరం

**భీమదేవరపల్ల, సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):** ముల్కనూరు ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుడగ జంగం కాలనీలో ఈరోజు వైద్య శిబిరం నిర్వహించారు. ఇటీవలి కాలంలో విషజ్వరాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ శిబిరంలో జ్వరాలతో బాధపడుతున్న వారికి మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై వైద్యులు అవగాహన కల్పించారు. ఏ రకమైన అనారోగ్య సమస్య వచ్చినా మొదట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆశ్రయించాలని, స్వయంగా మందులు వాడటం లేదా అర్హతలేని వ్యక్తుల వద్ద వైద్యం చేయించుకోవడం ప్రాణాంతకమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా. ప్రదీప్ రెడ్డి, స్థానిక ఉపకేంద్ర సిస్టర్ కళ, ఆరోగ్య కార్యకర్త రాజు, ఆశ కార్యకర్తలు జ్యోతి, గంగజమున, రజిని పాల్గొన్నారు.



# భక్తజన కమిటీ అధ్యక్షుడిగా గోడిశాల శ్రీకాంత్

**దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో చేయాలి**

**హిందూ ధర్మాన్ని అందరూ ఆచరించాలి గోడిశాల శ్రీకాంత్ (చిట్టి గౌడ్)**

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండల కేంద్రంలో దుర్గా దేవి నవరాత్రుల భక్తజన కమిటీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గోడిశాల శ్రీకాంత్ (చిట్టి గౌడ్) మాట్లాడుతూ భక్తజన కమిటీ



నూతన అధ్యక్షుడుగా ఎన్నుకున్నం దుకు గౌరవ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆధ్యాత్మిక వేడుకలను శ్రద్ధతో దైవభక్తితో అన్ని కార్యక్రమాలను అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్తానని హిందూ ధర్మాన్ని నా వంతుగా అందరూ ఆచరించడానికి కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే భక్తజన కార్యవర్గ సభ్యులుగా ఉపాధ్యక్షులు కొమ్మిడి శ్రావణ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొజ్జ నవీన్, కోశాధికారి గోలి అఖిల్, గుడి ఇంచార్జ్ ఉదయ్, నవరాత్రి కార్యక్రమాల ఇన్చార్జిగా గోడిశాల సాయి చరణ్ గౌడ్ నియమితులయ్యారు అందరు కూడా దైవ కార్యక్రమాలను నవరాత్రి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి దర్శనాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవడానికి సంపూర్ణంగా దైవ అనుగ్రహంతో కృషి చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భక్తజన కమిటీ అధ్యక్షులు గోడిశాల శ్రీకాంత్, కొమ్మిడి శ్రావణ్ రెడ్డి, బొజ్జ నవీన్, గోలి అఖిల్, ఉదయ్, గోడిశాల సాయి చరణ్ గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆత్మకూరు, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):**



తోటి మిత్రుని కుటుంబానికి చిన్న నాటి స్నేహితులు ఆర్థిక సహాయం అందించారు. అక్కంపేట హై స్కూల్ లో పదవ తరగతి 1999 - 2000 సంవత్సరం బ్యాచ్ మిత్రుడు అదే గ్రామానికి చెందిన బొడ్డు శ్రీనివాస్ కుమారుడు అనారోగ్యంతో మరణించినాడు. అధ్యక్షుడు గుర్రం వేణు మరియు మిత్ర బృందం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆర్థిక సాయం చేశారు. వీరి గురువు అయినటువంటి బేతి రమేష్ వెంట ఉన్నారు. అలాగే చౌళ్లపల్లి గ్రామానికి చెందిన పూజారి తిరుమలేష్ గారి నాన్న అనారోగ్యంతో మరణించగా మిత్రబృందం తిరుమలేష్ ఇంటికి వెళ్లి పరమాశించి ఆర్థిక సాయం అందచేశారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి):**



రైతులకు సరిపడా యూరియా దిగుమతి చేయకపోవడం ద్వారా తెలంగాణ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సోమవారం మండలంలోని ధర్నా రాస్తారోకో నిర్వహించి నా సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూయూరియా ఇస్తారా... రాజీనామా చేస్తారా అంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలతో కూడలి దద్దరిల్లింది. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రైతులకు ఎరువులు సమయానికి అందకపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కారణం కాదని, దేశవ్యాప్తంగా ఎరువుల సరఫరా బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. అయితే ఉద్దేశపూర్వకంగా తెలంగాణకు సరిపడా ఎరువులు అందించక రైతులను కష్టాల్లోకి నెట్టివేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు అనేకసార్లు కేంద్రాన్ని కోరినా రైతుల అవసరాలకు తగ్గ యూరియా సరఫరా జరగలేదని వారు పేర్కొన్నారు. రైతు సమస్యల విషయంలో కాంగ్రెస్ ఎప్పటికీ రాజీ పడదని, రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా పార్టీ తరపున పోరాటం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కేంద్రంలో చలో కలెక్టరేట్ ముట్టడి

## - దద్దరిల్లిన ములుగు కలెక్టరేట్



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ఎమ్మార్పీఎస్,విహెచ్ పిఎస్ ఆరోగ్యశ్రీ సాధించిన పోరాట సృష్టికర్త మహాజన సోషలిస్టు రాజ్యాధికార పోరాటాల వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితిఆధ్వర్యంలో సోమవారం చలో కలెక్టరేట్ ముట్టడి జరిగింది. ఎమ్మార్పీఎస్,విహెచ్ పిఎస్, ములుగు జిల్లా ఇంచార్జి చాతల్ల రమేష్ మాదిగ నేతృత్వంలో చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ముట్టడిని,ఉద్దేశించి చాతల్ల రమేష్ మాదిగ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు వికలాంగులకు 6000, వృద్ధులకు 4000, వితంతువులకు 4000, చేనేత కార్మికులకు 4000, కల్లుగీత కార్మికులకు 4000, ఒంటరి మహిళలకు 4000, కండరాల క్షీణత రక్తహీనత వ్యాధిగ్రస్తులకు 15000 ప్రతి నెల చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి బహిరంగ సభలో వాగ్దానం చేశారని గుర్తు చేశారు. గద్దెనెక్కి 21 నెలలు గడుస్తున్నా,ఆ దిశగా ఆలోచన చేయని పక్షంలో భారతదేశ మహాజన సోషలిస్టు రాజ్యాధికార పోరాటాల వ్యవస్థాపక అధ్యక్షుడు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లను వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి నేతృత్వంలో ముట్టడించాలని ఆదేశాల మేరకు వేలాదిమంది వికలాంగులు చేయూత పెన్షన్ దారులతో విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారులకు ఏ వాగ్దానం చేశారో ఆ వాగ్దానం నిలబెట్టకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని హెచ్చరించారు,అదే క్రమంలో ప్రతి ప్రభుత్వ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకుంటున్న ప్రభుత్వం వికలాంగులకు, వృద్ధులకు వితంతువులకు, చేయూత పెన్షన్ దారులకు 21నెలలుగా మోసం చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు, జరుగుతున్న మానవీయ ఉద్యమంలో మందకృష్ణ మాదిగ పోరాటాలకు మద్దతుగా సమాజం అండగా ఉండాలని ప్రజలకు,ప్రజాస్వామ్యవాదులకు,మేధావులకు,పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ముట్టడి ఉధృతిలో కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద విపరీతమైన ఉద్రిక్తమైన తోపులాటలో మాదిగ దండోరా జాతీయ నేత నెమలి నర్సయ్య మాదిగ స్పృహ తప్పి పడిపోయారు. మంగళవారం నుండి రాష్ట్ర ప్రభుత్వంపై జరుగుతున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి కార్యాచరణను మందకృష్ణ మాదిగ ప్రకటించిన విధంగా కార్యా చరణలో భాగస్వాములు కావాలని ప్రజలకు,ప్రజాస్వామ్య వాదులకు మేధావులకు పిలుపునిచ్చారు. చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో విహెచ్ పిఎస్ రాష్ట్ర నాయకుడు మంచోదు చంద్రమౌళి,మహాజన్ ములుగు జిల్లా కో ఇంచార్జి తడుగుల విజయ మాదిగ, దండోరా జాతీయ నేత దళితరత్న నెమలినర్సయ్య మాదిగ,వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు వెలుకుర్తి మోహన్ రావు,మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి రమేష్,వికలాంగుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు దూడపాక రాజు మాదిగ, జిల్లా నాయకులు కొండి రమేష్ మహాజన్,మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి గజ్జెల ప్రసాద్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షుడు మరాటి రవీందర్ మాదిగ,జిల్లా ప్రచార కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ,చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ శివక్క,రామన్న గూడెం గీతక్క,డాక్టర్ శ్రీనన్న మహాజన్,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి కరుణాకర్ మాదిగ,జిల్లా అధికార ప్రతినిధి గజ్జెల ప్రశాంత్ మాదిగ,మండల అధ్యక్షుడు కోతి కార్తీక్ మాదిగ ఏంపెల్లి జాషువా మాదిగ,ఎనగందుల మొగిలి మాదిగ,చిట్యాల నరేష్ మాదిగ,తిప్పనపల్లి నరేష్ మాదిగ,గోసంగి దుర్గారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలిగా కాకి సంధ్య నియామకం

**ములుగు సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):**
బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ)ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ ఆధ్వర్యంలో సోమవారం బిఎస్పీ ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలిగా కాకి సంధ్య నియమకయ్యారు. ఈ సందర్భంగా కాడపాక రాజశేఖర్ వర్మ మాట్లాడుతూ..మహిళలనురాజకీయంగా,ఆర్థికంగా రిజర్వేషన్లలో పురుషులతో సమానంగా వారికి బిఎస్పీ పార్టీ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని అగ్రకుల పార్టీలకతీతంగా మహిళలకు ఎక్కువ అవకాశాలు కల్పించి వారిని అన్నిరంగాలలో ముందు ఉంచుతామన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి యాసం సిద్ధార్థ పూలే, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కాకి వేణు,మహిళా నాయకులు విజయ,లక్ష్మీ, సురేఖ,నర్సక్క,పార్వతి, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

## నాగ లింగేశ్వర స్వామి వారికీ డిపాంతాలు బహుకరణ

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్08**
గణపురం మండల కేంద్రం లో వున్న నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడి దేవాలయం వద్ద నిన్న చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసి వేయడం జరిగింది. సోమవారం ఉదయం 6 గంటలకు తెరిచి ఆలయ అర్చకులు భద్రమయ్య సంప్రోక్షణ పూజ జరిపించి స్వామివారికి అభిషేకం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి దాత దూలం కుమార్ గౌడ్ శ్రీదేవి దంపతులు స్వామివారికి నిత్య దీపారాధన చేసే దీపాంతలను 2500 ఆలయ అర్చకునికి అందించడం జరిగింది ఆ దంపతులకు స్వామివారి కృప క్రెటాక్షణ కలగాలని ఆలయ అర్చకులు కమిటీ దీవించారు.



## ఆలయ అభివృద్ధికి నవగ్రహ ప్రతిష్టాపనకు నగదు అందజేసిన రిటైడ్ టీచర్ కృష్ణ మూర్తి అరుణ దంపతులు

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్08**



గణపురం మండల కేంద్రంలో పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయనికి కార్తీకమాసం లో గణపతి నవగ్రహ శివలింగ ప్రతిష్ట మహోత్సవం జరగనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం గణపురం మండల కేంద్రం చెందిన తిప్పని అరుణాదేవి. తిప్పని కృష్ణమూర్తి దంపతులు ఆలయంలో ప్రతిష్టాపనలో భాగంగా గణపతి విగ్రహం కొరకు 25.000 ?వేల రూపాయలను ఆలయనికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో ఆలయాల శుద్ధి కార్యక్రమం

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్08**



గణపురం మండలంలోని ధర్మారావుపేటలో ఆదివారం చంద్రగ్రహణం కారణగా ఆలయాల మూసిన సందర్భంగా తిరిగి సోమవారం శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో ఆలయాలు శుద్ధి కార్యక్రమం దేవత మూర్తులను గ్రామ దేవతలకు పవిత్ర గంగా నది జలలతో స్నానాలు జరిపించడం జరిగిందని అర్చకులు రాజేందర్ సంప్రోక్షణ చేసి దూప దీప నైవేద్యలతో యధావిధిగా పూజ కార్యక్రమాలు పునః ప్రారంభం చేశారని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలొ సమితి సభ్యులు వాల నర్సింగరావు దూలం శంకర్ ఆకుల దామోదర్ బెతి రవీందర్ రెడ్డి గందే ప్రకాష్ సింగం రాజవిరు ఎల్లంకి శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారని తెలిపారు

## వెల్ది మోడల్ స్కూల్లో ఘనంగా స్వయంపాలన మరియు ఉపాధ్యాయ దినోత్సవాలు

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 8 ( ప్రజాజ్యోతి)**



రఘునాథపల్లి మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో అంతర్జాతీయ అక్ష రాస్యత దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులే ఉపా ధ్యాయులుగా స్వ యం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కొందరు విద్యార్థులు ఈరోజు ఉదయం పూట ఉపాధ్యాయులుగా మారి చాలా ఉత్సాహంగా తరగతి గదులలో వివిధ సబ్జెక్టులలో పాఠాలను బోధించారు. ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా పాఠాలు బోధించిన విద్యార్థులకు మార్కులను వేసి బహుమతులు అందజేశారు. అదేవిధంగా మధ్యాహ్నం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి పాఠశాల ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించి వారి అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఆదర్శ పాఠశాల నుండి ఈ విద్యా సంవత్సరానికిగాను ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక కాబడిన ఆంగ్ల ఉపాధ్యాయుడు గణేష్ కందగట్ల ని శాలువాతో సత్కరించి ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ తో పాటు ఉపాధ్యాయులందరూ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఉపాధ్యా యుడు ప్రపంచ గతిని మార్చగల శక్తి కలవాడు మరియు అన్ని వృత్తులని తయారు చేసే ఏకైక వృత్తి ఉపాధ్యాయుడిదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తో పాటు ఉపాధ్యాయులు జయశ్రీ, మల్లం శ్రీధర్, రుద్రమదేవి, వినీల, సౌజన్య ప్రియ, కట్టా రాజు, పార్వతి, దారం శ్రీను, షహనా సుల్తానా, విజయ, మోహన్ రావు, రవి, శశికుమారి, మాలతి, లలిత, సురేఖ, వసంతమాధురి, తొండ రామకృష్ణస్వామి, రేణుక, వాసుదేవ్, రాజయ్య, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాలలకు న్యాయం చేయాలి

**- 99 జీఓ పై పునరాలోచించాలి - బండారి గిరి ప్రసాద్**






**పరకాల, సెప్టెంబర్ 08,(ప్రజా జ్యోతి):** హన్మకొండ జిల్లా పరకాల పట్టణం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణలో భాగంగా గ్రూప్ 3 లో ఉన్న 26 కులాల మాలలకు అన్యాయం చేసే విధంగా ఉన్న జీవో 99 లో భాగమైన ఎమ్మెల్యేలను ఇట్టి జీవో 99 పై పునరాలోచన చేసి అసెంబ్లీలో చర్చించి మాలలకు న్యాయం చేకూర్చే విధంగా సోమవారం జాతీయ మాల మహానాడు పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు పరకాల పట్టణ అధ్యక్షులు బండారి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని శాంతియుతంగా ముట్టడిలో భాగంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అందుబాటులో లేని సందర్భంగా స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ రాజి రెడ్డికి, పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ కి జీవో 99 పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహస్వామి,జిల్లా నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కలిసిన రాజభద్రయ్య

**హసన్‌పర్తి, సెప్టెంబర్-08(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు బట్టి విక్రమార్కను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు బందెల రాజభద్రయ్య సోమవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర టీపీసీసీ ప్రతినిధుల సమావేశంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య డిప్యూటీ సీఎంకు పూల బొకే అందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి కల్పించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన బట్టి విక్రమార్క మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ కోసం క్రియాశీలంగా, మొదటి నుండి కష్టపడి పనిచేస్తున్న నాయకులకు తప్పక నామినేటెడ్ పదవులు కల్పిస్తాం. రాజభద్రయ్య లాంటి సీనియర్ నాయకులకు ప్రాధాన్యత ఇస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు



మంచాల దామోదర్, బొడ్డు ప్రసాద్, విష్ణు, యాకస్వామి, శ్రీనివాస్, దాసు తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఆత్మహత్యాయత్నం కలకలం

**పురుగుల మందు తాగిన జూనియర్ అసిస్టెంట్ వాంకుడోత్ కల్పన**

**నల్లబెల్లి/ సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ వాంకుడోత్ కల్పన ఆత్మహత్యాయత్నం చేయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పురుగుమందు తాగిన కల్పనను వెంటనే నర్సంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అక్కడ ఆమెకు చికిత్స అందుతోంది.కల్పన తనపై కాంగ్రెస్ నాయకుడు మాలోత్ చరణ్ సింగ్ లైంగిక వేధింపులు, ఫిర్యాదులు చేస్తే ఉద్యోగం కోల్పోతావన్న బెదిరింపుల కారణంగానే ఆత్మహత్యాయత్నం చేసినట్లు పేర్కొనడం ఈ ఘటనకు మరింత ప్రాధాన్యత తీసుకొచ్చింది. ఈ వ్యవహారంపై



పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా, బీఆర్ఎస్ మండల నాయకుడు, మాజీ సర్పంచ్ లావుడియా తిరుపతి స్పందిస్తూ కల్పన ఆత్మహత్యాయత్నానికి కారణమైన మాలోత్ చరణ్ సింగ్, మేడపల్లి మాజీ ఎంపిటిసి మోహన్‌లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనతో అధికార వర్గాల్లోనే కాకుండా ఉద్యోగుల వర్గాల్లోనూ తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. మహిళా ఉద్యోగులు పనిస్థలంలో ఎదుర్కొంటున్న సమస్యలు, వేధింపుల అంశం మరోసారి వెలుగులోకి రావడంతో ఈ కేసు ఏ దిశలో సాగుతుందన్నదానిపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది.

## ప్రతి గ్రామంలో శుద్ధి చేసిన తాగునీరు అందించాడానికి బాల వికాస్ వీడిని కలిసిన ఎమ్మెల్యే

**పాలకుర్తి సెప్టెంబర్ 08/ ప్రజా జ్యోతి /** కలుషితమైన నీరు త్రాగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సోమవారం హనుమకొండ ఫాతిమా నగర్ లోని బాల వికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో త్రాగునీటి సమస్య తో కలుషితమైన నీరు తాగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వివిధ గ్రామాల ప్రజలకు శుద్ధి చేసిన త్రాగు నీరు అందించడానికి వాటర్ ప్లాంట్ లు మంజూరు ఇప్పించాలని కోరారు. ఎమ్మెల్యే ప్రజల కోసం చేస్తున్న కృషికి బాల వికాస్ అధికారి శౌరి రెడ్డి ప్రతి గ్రామంలో అతి త్వరలో శుద్ధి చేసిన తాగునీరు అందించే దుకు కృషి చేస్తానని తెలిపారు.



# పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ




**పరకాల, సెప్టెంబర్ 08,(ప్రజాజ్యోతి):** పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని పరకాల పట్టణ తహసీల్దార్ కు ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు ?8158 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని, వాటి కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా విద్యాశాఖ మంత్రిని నియమించలేదని ఆయన విమర్శించారు. పరకాలలో ఎస్సీ బాయ్స్ హాస్టల్ నిర్మించాలి, ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, కాలేజ్ ప్రెసిడెంట్ అజయ్, ఉపాధ్యక్షుడు సిద్ధు, విష్ణువర్ధన్, అరుణ్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల యాప్‌ను ఉపయోగించుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ సుష్మ**

**పరకాల, సెప్టెంబర్ 08, (ప్రజాజ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ సొసైటీ ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరులో నిర్మాణ పనులను దశలవారీగా ఫోటోలను లబ్ధిదారులే అప్లోడ్ చేసుకొని బిల్లులు పొందవచ్చని పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ తెలిపారు. వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా లబ్ధిదారులే స్వయంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులకై దశలవారీగా బిల్లులు పొందుటకు మరింత పారదర్శకంగా రూపొందించబడిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో ఫోటోలు అప్ లోడ్ చేసే క్రమంలో ఏదన్నా సాంకేతిక సమస్యలు లేదా ఇంకా ఏదన్నా సమస్యలు ఏర్పడితే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఈ టోల్ ఫ్రీ నెంబర్ : 18005995991 కి ఫోన్ చేస్తే అట్టి సమస్యను టెక్నికల్ టీమ్ మెంబర్స్ ద్వారా త్వరగా పరిష్కరించబడతాయని తెలిపారు.

# ఐటిఐలో ఉత్తమ శిక్షకుడిగా అవార్డు అందుకున్న కొండ్ర సుదర్శన్

**అభినందనలు తెలిపిన గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం**

**భీమదేవరపల్లి: సెప్టెంబర్ 8 ( ప్రజా జ్యోతి)**




సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధికి చేసిన అద్భుతమైన కృషికి గాను ఉత్తమ ఐటీఐ శిక్షకుడి గా ముస్తఫాపూర్ వాసి కొండ్ర సుదర్శన్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు శిక్షణలో ఆయన ప్రతిభను, విద్యార్థులను శక్తివంతం చేయడంలో నిబద్ధతను, పారిశ్రామిక శిక్షణ రంగంలో భవిష్యత్ నిపుణులను రూపొందించడంలో ఆయన చేసిన అద్భుతమైన కృషిని గుర్తించిందని అన్నారు. ఈ సందర్భంగా ముస్తఫా పూర్ విశ్వబ్రాహ్మణ సంఘం అభినందనలు తెలియజేశారు. అవార్డు అందుకోవడం వల్ల మా సంఘ సభ్యులందరికీ గర్వం ఉందని నాణ్యమైన శిక్షణ , విద్యను ప్రోత్సహించడంలో మా నిబద్ధతను బలోపేతం చేస్తుందని విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొండ్ర ఈశ్వరయ్య, కార్యదర్శి కొండ్ర సత్యం , సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

# యూరియా కోసం రైతుల ఆందోళన





పరకాల, సెప్టెంబర్ 08,(ప్రజా జ్యోతి):
హనుమకొండ జిల్లా పరకాల వ్యవసాయ మార్కెట్‌లో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుండి క్యూల్లో నిలబడ్డా టోకెన్ కూడా అందడం లేదని రైతులు మండిపడ్డారు. వ్యవసాయ శాఖ అధికారులు 10 ఎకరాలు పైగా భూమి కలిగిన పెద్ద రైతులకు ఫోన్ చేసి సమాచారం ఇస్తున్నారని, ఒక ఎకరం భూమి ఉన్న చిన్న రైతులను పూర్తిగా విస్మరిస్తున్నారని వారు ఆరోపించారు.దీంతో ఓపిక నశించిన రైతులు రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. ఈరోజు టోకెన్ ఇచ్చి రేపు బస్తాలు ఇస్తామనే మాటలు చెబుతున్న అధికారుల తీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు."రెండు రోజులు పడిగాపులు కాసి చివరికి రెండు బస్తాలు ఇస్తారా?" అని ప్రశ్నించిన రైతులు 400 యూరియా బస్తాలకు 1000 మందికి పైగా రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు






పరకాల, సెప్టెంబర్ 08,(ప్రజా జ్యోతి):
పరకాల పట్టణంలో మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం శ్రీ భవానీ సమేత కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజల అనంతరం బస్టాండ్ కూడలిలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరిపారు. తరువాత స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు బ్రెడ్ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ తరపున చల్లా ధర్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్ళు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మాజీ మహిళ కౌన్సిలర్లు దూరం**

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అయితే ఈ వేడుకలకు బిఆర్ఎస్ మహిళా మాజీ కౌన్సిలర్లు హాజరుకాకపోవడంతో పార్టీ వర్గాల్లో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. మహిళా నాయకుల గైర్హాజరు రాజకీయ చర్చలకు దారి తీస్తోంది.




# నడికూడలో చల్లా జన్మదిన వేడుకలు..

నడికూడ, సెప్టెంబర్ 08,(ప్రజా జ్యోతి):
పరకాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జన్మదిన సందర్భంగా నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు) ఆధ్వర్యంలో నడికూడ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, పండ్ల పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) మాట్లాడుతూ పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన నాయకుడు, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, నాయకుడన్న పదానికి నిలువెత్తు రూపం, నేటి యువతరానికి ఆదర్శం, రాజకీయాల్లో మచ్చ లేని జనహృదయ నేత అని, కార్యకర్త కి ఆపద అంటే నేను ఉన్నా అంటూ అండగా ఉండే నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు నందికొండ జైపాల్ రెడ్డి , మచ్చ రవీందర్ , సుధాటి వెంకటేశ్వర్ రావు ,నడికూడ మాజీ సర్పంచ్ ఊర




రవీందర్ రావు,నమండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి , రావుల కిషన్, మండల యూత్ నాయకులు ముస్కే రాము, గుడికంధుల శివ, దురిశెట్టి వెంకటేష్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండల కేంద్రంలో ఘనంగా "చల్లా" జన్మదిన వేడుకలు


ఆత్మకూరు, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):



ఆత్మకూరు మండల కేంద్రంలో "చల్లా" జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ పార్టీ ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో టౌన్ ప్రెసిడెంట్ పాపని రవీందర్ అధ్యక్షతన మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దామెరలో చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు

దామెర, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):
దామెర మండల కేంద్రంలో చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముద్దసాని సహోదర్ రెడ్డి పాల్గొన్నారు. బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణీ చేశారు. చల్లా ధర్మారెడ్డి పుట్టిన రోజు ను స్ఫూర్తిగా తీసుకుని అందరూ సమన్వయంగా పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరం కలిసి పనిచేద్దాం.. కేసీఆర్ ప్రభుత్వాన్ని తీసుకొద్దామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.



## ఇల్లందకుంట రామాలయ కమిటీ చైర్మన్ రామారావుకు ఘన సన్మానం

**జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్**

ఎల్కతుర్తి సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి)



ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ మాట్లాడుతూ అపర భద్రాద్రి ఇల్లందకుంట శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావును హింగే భాస్కర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. స్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్ గా రామారావు చక్కటి సేవలు అందిస్తున్నారని భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో రామారావును భాస్కర్ రైతు సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హన్మకొండ ఆర్ ఎంపీల జిల్లా అధ్యక్షులు నాగుర్ల సంతోష్, హింగే రవీందర్,నాగుర్ల చిన్న వీరన్న,లోనే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కామాఖ్య దేవిని దర్శించుకున్న చల్లా దంపతులు

పరకాల, సెప్టెంబర్ 08,(ప్రజా జ్యోతి):



అస్సాంలోని గౌహతిలో నీలాచల్ పర్వతంపై కొలువైన కామాఖ్య దేవి అమ్మవారిని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కుటుంబసమేతంగా దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజు శక్తిపీఠాలలో ఒకటైన, స్త్రీ శక్తి స్వరూపమైన కామాఖ్య వరదాయిని అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

# రాజస్థాన్ జోధ్ పూర్ లో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

**దేశవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులకు ఆహ్వానం**

**జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపురావు**

**జమ్మికుంట, సెప్టెంబర్ 08 ( ప్రజాజ్యోతి ):** జర్నలిస్టుల ఉద్యమంలో 75 ఏళ్ళ చరిత్ర కలిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు ఈ నెల 11, 12, 13 తేదీలలో రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో జరుగుతాయని ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపురావు తెలిపారు. సూర్య నగరంగా ప్రసిద్ధిగాంచిన జోధ్ పూర్ నగరంలో తొలిసారిగా జరుగుతున్న ఈ మూడు రోజుల జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 500 మంది ప్రతినిధులు హాజరవుతారని సోమవారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. జోధ్ పూర్ లోని మహేశ్వరి భవన్ (ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు దివంగత డాక్టర్ కె.విక్రమ్ రావు స్మారక హాల్) లో 11వ తేదీన రాజస్థాన్ కళా బృందాల సాంస్కృతిక ప్రదర్శనల స్వాగతంతో ఈ సమావేశాలు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రారంభ సమావేశాల్లో పలువురు కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా "డిజిటల్ యుగంలో జర్నలిజం-మారుతున్న పరిస్థితులు-సవాళ్ళు"అన్న అంశంతో పాటు, "బ్లాక్ మెయిలింగ్-ఎల్లో జర్నలిజం-తీవ్రమైన ఆందోళన", "జర్నలిస్టుల రక్షణ-మీడియా యాజమాన్యాలు, ప్రభుత్వాల పాత్ర", "జర్నలిస్టుల విశ్వసనీయత-పత్రికల సామాజిక బాధ్యత" తదితర అంశాలపై ప్రముఖ సీనియర్ పాత్రికేయులు ప్రసంగిస్తారన్నారు. రెండో రోజు మూడో రోజు జరిగే ప్రతినిధుల సమావేశాల్లో దేశం నలుమూలల నుంచి వచ్చే ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ, వర్కింగ్ కమిటీ సభ్యులు,జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని, ఆయా రాష్ట్రాల జర్నలిస్టుల సమస్యలపై నివేదికలు సమర్పిస్తారని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని, ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ స్కీం, జర్నలిస్టుల వేజ్ బోర్డు, రద్దయిన రైల్వే రాయితీ పాసుల పునరుద్ధరణ తదితర అంశాల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ జాతీయ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి 25 మంది ప్రతినిధులు ఈనెల 9న బయలుదేరి వెళుతున్నట్లు వారు తెలిపారు.

# మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్

**ఇల్లందకుంట,సెప్టెంబర్08( ప్రజాజ్యోతి):** మాల మహానాడు నాయకులను ఇల్లందకుంట పోలీసులు సోమవారం ఉదయం ముందస్తు అరెస్ట్ చేశారు. ఇల్లందకుంట మండలం పాతర్లపల్లి కి చెందిన కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం శ్రీనివాస్, సిరిసేడు కి చెందిన ఇల్లందకుంట మండల యూత్ అధ్యక్షులు గొట్టే రాజశేఖర్ లను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రం లో 99 జీవోను రద్దు చేసి, 22 రోస్టర్ పాయింట్ నుండి ఒకటవ రోస్టర్ పాయింట్ గా సవరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు సూచనలు చేసినప్పటికీ పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయ ముట్టడికి వెళ్తున్న తమని ఇల్లందకుంట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించరాని తెలిపారు..



# పారిశుద్ధ్య కార్మికుడి మృతిపై కేటీఆర్ ఆరా..!

**ఫోన్‌లో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్**

**అందోళన చెందవద్దు ఆదుకుంటామని హామీ**

**పిల్లల పేర్లపై డబ్బలు అందిస్తామని భరోసా**

**గతంలో జీతాల ఇబ్బందులు లేవని తెలిపిన మృతుని తల్లి**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తూ పెండింగ్ వేతనం రాకపోవడంతో కార్మికుడు మైదం మహేశ్ పురుగుల మందు తాగి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. పారిశుద్ధ్య కార్మికుడి మృతి పై బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరా తీశారు. ఈమేరకు రెడ్ కో మాజీ చైర్మన్ వై సతీశ్ రెడ్డి కేటీఆర్ ఆదేశాలమేరకు ఆదివారం మాధవరావుపల్లి లోని మృతుని ఇంటికి చేరుకొని పరామర్శించారు. విషయాన్ని కేటీఆర్‌కు ఫోన్‌లో తెలియజేయగా కేటీఆర్ మృతుని తల్లితో మాట్లాడి మైదం మహేశ్ మృతికి గల కారణాలను అడిగారు. ఈమేరకు మృతుని తల్లి కేటీఆర్‌తో ఫోన్ మాట్లాడుతూ గత 6 నెలలుగా వేతనాలు రాక పోవడంతో మనస్థాపంలో మృతి చెందాడని తెలిపారు. తన కొడుకుకు నలుగురు ఆడపిల్లలు కాగా గతంలో ఒక పాప జ్వరంతో మృతి చెందినట్లు,ఆ సమయంలో సైతం జీతం రాలేదని తెలియజేసింది. పైసల కోసం తిప్పలు పడితే ఒక రెండు వేలు మాత్రమే ఇచ్చారని,ఆ సమయంలో అవి సరిపోక బిడ్డ చనిపోయిందని వివరించారు. ఆరు నెలులగా జీతం పైసలు ఇవ్వకుండా ఇబ్బందులు చేస్తూ స్మశానం వద్ద పని చేయించారని, ఇంట్లో భార్య పిల్లలు,తిండి తికాన లేక అవస్థలు పడ్డారని వాపోయింది. కొన్ని రోజుల క్రితం మరో బిడ్డకు జ్వరం వస్తే బయట రెండు వేల రూపాయలు బాకీ తెచ్చి దావాఖానలో చూపించాడని,జీతం కోసం తిరిగి తిరిగి బాధకు గురైన నా కొడుకు మున్సిపాలిటీ వాళ్ళు స్మశాన వాటిక కోసం ఇచ్చిన గడ్డి మందును తాగి చనిపోయాడని తెలిపింది. దీంతో కేటీఆర్ మనసు చలించిపోయి దిగ్భాంతి వ్యక్తం చేశారు. కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కేసీఆర్ తరుపున ముగ్గురు ఆడబిడ్డలను ఆదుకుంటామని,పార్టీ తరుపున పిల్లల పేర్లపై ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. రెండు రోజులో సతీశ్ రెడ్డి,బడే నాగజ్యోతి తో సాయం అందిస్తారని అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. గతంలో ఇలాంటి ఇబ్బందులు ఉండేవా అని కేటీఆర్ అడిగిన క్రమంలో మహేశ్ తల్లి గతంలో ఇలా జీతం ఇబ్బందులు లేవని, ఆరు నెలల నుండి తన కొడుకు చేసిన కష్టం పైసల కోసం గోస పడ్డాడని తెలిపింది. అనంతరం మృతుని అన్న కుమార్తె మైదం జ్యోతి,సతీశ్ రెడ్డి దృష్టికి మైదం మహేశ్‌తో చనిపోయే ముందు ఎవరు లేని సమయంలో వచ్చి వీడియో తీయించుకున్నారు అని,నీళ్ళు అనుకొని పురుగుల మందు తాగినట్లు చెప్పించారని తెలిపింది. తామంతా ఆ సమయంలో దావాఖానలోనే ఉన్నామని, రెండు,మూడు రోజులనుండి నీళ్ళుకావాలని అడుగుతుండే వాడని,ఈ క్రమంలో కిరిటి,రఘు అనే ఇద్దరు వచ్చి తన బాబాయ్ అయిన మహేశ్‌తో వారికి అనుకూలంగా మాటలు మాట్లాడించి వీడియోను తీశారని,జీతం రాకపోవడం వారు పెట్టిన ఇబ్బందుల వల్లనే చనిపోయాడని తెలిపారు. స్పందించిన సతీశ్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కేటీఆర్ ఆదేశాల మేరకు పార్టీ తరుపున సాయం అందిస్తామని, మహేశ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వంతో కొట్లాడు తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి,పోరిక పూమ నాయక్,వేములపల్లి బిక్షపతి,పోరిక విజయ్ రాం నాయక్,కోగిల మహేష్,గరిగే రఘు,ఆకుతోట చంద్రమౌళి, నర్ర భద్రయ్య,గణేష్,చంటి,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సఫాయి కార్మికులకు కూడా జీతాలివ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

**- మైదం మహేష్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేసేవరకు పోరాటం చేస్తాం**

**- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం**

**- బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుని ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యనేనని దీనికి మంత్రి సీతక్క బాద్యత వహించాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. ఈమేరకు సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బడే నాగ జ్యోతి కార్యకర్తలతో కలిసి ఏరియా హాస్పిటల్ నుండి బస్టాండ్ వరకు బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగ జ్యోతి మాట్లాడుతూ..ఐదు నెలల నుండి వేతనం అందించడంలేదని ములుగు మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేష్ అధికారులను కోరిన కూడా జీతం ఇవ్వలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మైదం మహేష్ ఆత్మహత్య కు కారణం కాంగ్రెస్ సర్కారే కారణమని విమర్శించారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క బాధ్యత వహించి వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన సర్కార్ మహేష్ మరణంపై దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. మంచినీళ్లు అనుకొని పురుగుల మందు తాగినట్టు చెప్పి ఒక ఫేక్ వీడియోను సృష్టించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆదుకోవాల్సిన సర్కారే ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టిందని మండిపడ్డారు. తప్పుడు చర్యలతో ప్రభుత్వం ఘోర వైఫల్యం కప్పిపుచ్చుకోలేరన్నారు. మైదం మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడం లేదని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టామని, కార్యక్రమం ద్వారా వచ్చిన మొత్తాన్ని వారికుటుంబానికి అందిస్తామని తెలిపారు. మైదంమహేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై పోరాట చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, వేములపల్లి బిక్షపతి,పోరిక విజయ్ రామ్ నాయక్,గొర్రె సమ్మయ్య,కోగిల మహేష్, వేల్పుల సత్యం,ఆకుతోట చంద్రమౌళి,గరిగే రఘు, బైకాని సాగర్,గండి కుమార్, కవ్వంపల్లి బాబు,గడ్డమీది భాస్కర్,యూనిస్,మాదం సాగర్,వాంకుడోత్ రాందాస్,దూడబోయిన శ్రీనివాస్,గజ్జి నగేష్, సోహెల్,కోడెపాకమహేందర్ ,జట్టి పున్నం,దేవర రాజు, ఇర్ప విజయ,మర్రి అంకుష్, ఎండి ఖాసీం,ఆరెపల్లి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలపై దాడి చేసిన టీచర్ ను సస్పెండ్ చేసి విధుల నుండి తొలగించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఇంగ్లీష్ మీడియం ఆశ్రమ పాఠశాల లో ఉపాధ్యాయురాలిగా వృత్తి నిర్వహిస్తున్న పద్మ అనే హిందీ టీచర్ విద్యార్థులతో అనుచితంగా అమానుషంగావ్యవహరిస్తూ పిల్లలపై దాడి చేస్తుందని వెంటనే అలాంటి ఉపాధ్యాయురాలను సస్పెండ్ చేసి విధుల నుండి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి అధికారులను డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తాడ్వాయి మండలం మేడారం హాస్టల్ లో ఇంగ్లీష్ మీడియం పదవ తరగతి విద్యార్థిని కాక సాయి ప్రసన్న అనే విద్యార్థి అనారోగ్యంతో హాస్టల్లో ట్రీట్మెంట్ తీసుకుంటుందని తెలియగానే ఎస్ఎఫ్ఐ బృందం ఆమెను పరామర్శిస్తూ మాట్లాడడం జరిగిందని తెలిపారు. వారం రోజుల క్రితం అనారోగ్యంతో తన సొంత గ్రామమైన రామాంజాపూర్ వెంకటాపురం మండలానికి వెళ్లడం జరిగింది. అనంతరం ట్రీట్మెంట్ తీసుకునే హాస్టల్ కు వచ్చాక శనివారం హాస్టల్ లో తరగతి గదిలోనే హిందీ టీచర్ ఇన్ని రోజులు ఎక్కడికి పోయావు,ఎందుకు వెళ్లావు..బజార్లలో తిరగడానికి వెళ్ళావా..?, హోం వర్క్ చేయలేదు. చదవలేదని నానాబూతులు తిడుతూ కొడుతూ కాలితో తన్నడం జరిగిందని తెలిపారు. తల్లిదండ్రులను విడిచిపెట్టి వచ్చి హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు తల్లిదండ్రుల్లాగా చూసుకోవాల్సిన ఉపాధ్యాయులు పిల్లలను ఇష్టరీతిలో కొడుతూ



తిడుతూ వ్యవహరిస్తూ ఆయా వృత్తిని మర్చిపోయి వృత్తికే చెడ్డపేరు తీసుకు వస్తున్నారని అన్నారు. పద్మ అనే మేడం గతంలో కూడా విద్యార్థులతో ఈవిధంగానే అమానుషంగా కొడుతూ తిడుతూ వ్యవహరిస్తోందని తెలియజేశారు. మేడం ఆ విధంగా కొట్టగా ఆదివారం సాయంత్రం సాయి ప్రసన్న అనే పదవ తరగతి విద్యార్థి 16 నుండి 17 జ్వరం గోలీలు మింగడం జరిగింది. దీంతో అమ్మాయి అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరిగింది. వెంటనే హాస్టల్ సిబ్బంది ములుగు హాస్పిటల్ కు తీసుకువచ్చి ట్రీట్మెంట్ ఇస్తున్నారని తెలియజేశారు. పిల్లల పట్ల ఇంత కర్కషంగా వ్యవహరిస్తున్న హిందీ ఉపాధ్యాయురాలు పద్మను సస్పెండ్ చేసి విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్,గణేష్, సాయి,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి 21 కోట్ల నిధులు

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి సెప్టెంబర్ 8 / ప్రజా జ్యోతి**
నియోజకవర్గ అభివృద్దె లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తూ సోమవారం హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఎమ్మెల్యే అశ్విని రెడ్డి మర్యాదపూర్వకముగా కలిసినారు. ఎమ్మెల్యే మంత్రితో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు, భూ సమస్యలు, గృహ నిర్మాణ పథకాల కేటాయింపులపై నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చించడం జరిగినది అనంతరం మైనార్టీ సంక్షేమ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి రోడ్ల నిర్మాణానికి 21 కోట్ల నిధులను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు గృహం నిర్మాణ పథకాలు ప్రజలకు అవసరమైన ప్రభుత్వ పథకాలను వేగంగా అమలు చేయాలన్న అంశాలపై చర్చించిన అనంతరం మంత్రి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పట్ల కట్టుబడి ఉందని తెలిపారన్నారు. నియోజకవర్గంలోని తండాలకు రహదారులు దయనీయ



పరిస్థితుల్లో ఉన్నాయని గత ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి పట్టించుకోలేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రహదారులు లింకు రోడ్లు మరమ్మతుకు నిధులు కేటాయించాలని కోరిన వెంటనే మంత్రి అట్లూరి లక్ష్మణ్ స్పందించి 21 కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని అడిగిన వెంటనే స్పందించిన మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు..

# కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపుల కారణంగా జూనియర్ అసిస్టెంట్ కల్పన ఆత్మహత్యాయత్నం..!

**నల్లబెల్లి,సెప్టెంబర్08(ప్రజాజ్యోతి):**
మాలోత్ చరణ్ సింగ్ మాజీ ఎంపిటిసి మేడపల్లి మాలోత్ మోహన్ వేధింపుల కారణంగా ఆత్మహత్యాయత్నం చేయడం జరిగింది. ఇదంతా స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి అండదండలు చూసుకుని వేధింపులు కొనసాగుతుంది వీరనే కాకుండా ఇంకా చాలామంది అధికారులను నానా రకాలుగా ఇబ్బంది పెట్టుకుంటూ వారి మాటలను వినకుంటే కక్షపూరితమైన ఇబ్బంది పెట్టే విధంగా అధికారం అండదండలు చూసుకొని బెదిరింపులకు పాల్పడడం జరుగుతుంది. సాధ్యపడని పని కూడా సాధ్యమయ్యేటట్టు చేయాలి మానసికంగా



లైంగికంగా అన్ని రకాలుగా అధికారుల అండదండలతో కిందిస్థాయి అధికారులను వేధించడం ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి అండదండలు చూసుకొని జరుగుతుంది. కావున జూనియర్ అసిస్టెంట్ కల్పన ఆత్మహత్య కారణమైన మాలోత్ చరణ్ మాజీ ఎంపీటీసీ మేడిపల్లి మాలత్ మోహన్ ల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఇవి ఆరోపణలు కావు ఆమె స్వయంగా స్వహస్తాలతో వారి పేర్లను లెటర్ లో ప్రస్తావించడం జరిగింది కావున చట్టపరమైన చర్యలు తప్పకుండా వారిపై తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుంది

## మండల స్థాయిలో ఈనెల 10లోపు ఎస్ జిఎఫ్ఐ క్రీడలు పూర్తి చేయాలి

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**



ములుగు జిల్లా 69వ ఎస్ జిఎఫ్ఐ(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ములుగు జిల్లాలో గల అన్ని మండలాల్లోని పాఠశాలల క్రీడలను ఈనెల 10వ తేదీ లోపు పూర్తి చేయాలని జిల్లా క్రీడల సెక్రెటరీ బల్గూరి వేణు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ఆదేశానుసారం సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు పిఈటి,పిడి లను సమన్వయం చేసుకొని మండలానికి సంబంధించిన బాల బాలికల మండల స్థాయి జట్టులను జిల్లా స్థాయిలో ఆడడానికి సిద్ధంగా ఉంచాలని కోరారు.

## ముగిసిన ఈఎంఆర్ఎస్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

కోనరావుపేట: సెప్టెంబర్.08(ప్రజా జ్యోతి) కోనరావుపేట మండలం మరిమడ్లలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఈఎంఆర్ఎస్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. ఈ పోటీల్లో రాష్ట్రం నుండి 23 జట్లు 1200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన టీం లకు, క్రీడాకారులకు బహుమతులతో పాటు మెడల్స్ సర్టిఫికెట్లను ప్రిన్సిపల్ ఆర్ఎస్ యాదవ్, స్పోర్ట్స్ ఆఫీసర్ వీర్య నాయక్ లు అందజేశారు. ఈ పోటీలో కబడ్డీలో విన్నర్ గా పాల్వంచ టీం, రన్నర్ గా కొత్తగూడ టీంలు నిలిచాయి. ఖో ఖో లో విన్నర్ గా ఎల్లారెడ్డిపేట టీం, రన్నర్గా ఇందల్వాయి, వాలీబాల్ లో విన్నర్గా ఇందల్వాయి, రన్నర్ గా దుమ్ముగూడెం, హ్యాండ్ బాల్ లో విన్నర్ గా కురివి, రన్నర్ గా కల్వకుర్తి, ఫుట్బాల్ లో విన్నర్ గా గండుగులపల్లి టీం, రన్నర్ గా ఎల్లారెడ్డిపేట, బాస్కెట్బాల్ లో విన్నర్ గా గాంధారి, రన్నర్ గా బాలానగర్, హాకీ లో విన్నర్ గా గండుగులపల్లి, గన్నవరం ఎల్లారెడ్డిపేట్ టీంలు విజేతలుగా నిలిచాయి.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా చందుపట్ల తిరుపతి రెడ్డి

**రామగిరి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) :**
సెంటినరీ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్%-%పోర్ట్ హై స్కూల్, బేగంపేట లో గల సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా విద్యాధికారి మాధవి తిరుపతి రెడ్డి నీ శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా తిరుపతి రెడ్డి ఎంపికపై పాఠశాల ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## కోరపల్లి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన దబ్బేట రవీందర్**

**జమ్మికుంట, సెప్టెంబర్08( ప్రజాజ్యోతి ):**




జమ్మికుంట మండలం కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ప్రధానోపాధ్యాయుడు దబ్బేట రవీందర్ ఉత్తమ ఉపాధ్యాయుని గా అవార్డు అందుకున్న సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ప్రకృతి ప్రేమికుడు గుడిమిల్ల బలరాం కి ఉపాద్యాయులకు ఆక్సిజన్ ప్లాంట్స్ అందజేస్తూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.. మండల స్థాయిలో ఉత్త ఉపాధ్యాయుడిగా ఎన్నికైన దబ్బేట రవీందర్ ని జమ్మికుంట లో ఎమ్మార్వో, మండల విద్యాధికారి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించరాని అన్నారు.. ఈ కార్యక్రమంలో కోరపల్లి పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు గ్రహీత రవీందర్ మాట్లాడుతూ... అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని, ఇంకా నా పై బాధ్యత పెరిగిందని తెలిపారు..